

వైభవంగా ఏకాదశి ఉత్సవం



నారాయణవనం: మండల కేంద్రంలో టీటీడీ అనుబంధంలో ఉన్న శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం ఏకాదశి పూజలు వైభవంగా జరిగాయి. వేకువజామున సుప్రభాత సేవతో నిత్య కై ంకర్యాలను పూర్తి చేశారు. ఏకాదశి గడియల్లో అర్చనలు నిర్వహించి, ధూప దీప నైవేద్యాలను సమర్పించారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవీ సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి తిరుచ్చి వాహనాన్ని అధిష్టించి తిరు వీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించారు.











ఒత్తిళ్లతోనే మానసిక రుగ్మతలు



అవగాహన ర్యాలీ ప్రారంభిస్తున్న డాక్టర్ రిజ్వాన్

రొంపిచెర్ల: ఒత్తిళ్ల వలనే మానసిక రుగ్మతల బారిన పడుతున్నారని, ప్రతిఒక్కరూ మానసిక ఆరోగ్యానికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలని పీహెచ్‌సీ డాక్టర్ రిజ్వాన్ అన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం స్థానిక పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఆయన రొంపిచెర్లలో అవగాహన ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. పరుగులమయమైన జీవితంలో మానసిక ఒత్తిళ కారణంగా బీపీ, షుగర్, ఇతర వ్యాధుల బారిన పడుతున్నారని, ఒత్తిళ్లను జయించేందుకు యోగా, ధ్యానం చేయడం ఒక వ్యాపకంగా చేసుకోవాలన్నారు. జూనియర్ వైద్యులు దినేష్ కుమార్ నాయక్, సీహెచ్‌ఓ కాంతమ్మ, మండల ఆరోగ్య విద్యాధికారి రాజేశ్వరి, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పుంగనూరులో..

పుంగనూరు: మానసికంగా బాధపడే వారిని ప్రేమతో ప్రతి ఒక్కరూ ఆదరించాలని పెద్దపంజాణి ఎంపీపీ, న్యాయవాది రెడ్డెప్ప అన్నారు. మంగళవారం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని భవిత కేంద్రంలో సీనియర్ సివిల్ జడ్జి వాసుదేవరావు ఆదేశాల మేరకు నిర్వహించారు. మానసిక వికలాంగులకు బిస్కెట్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు. పిల్లల్లో ఆత్మస్థైర్యాన్ని పెంచేలా అందరూ చొరవ తీసుకోవాలని కోరారు. న్యాయవాదులు సివి.రమేష్‌బాబు, టి.వెంకట్రమణ తదితరులు పాల్గొన్నారు.

పలమనేరులో..



బుద్ధిమాంద్యం పిల్లలకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేస్తున్న న్యాయవాదులు

పలమనేరు: పట్టణంలోని నడింపల్లె రిమ్మర్స్ బుద్ధిమాంద్యం పిల్లల పాఠశాలలో స్థానిక సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రపంచ మానసిన ఆరోగ్య దినోత్సవం నిర్వహించారు. మానసిన ఆరోగ్యాన్ని ఎలా పెంపొందించుకోవాలో విపులంగా ఆయన వివరించారు. అనంతరం బుద్ధిమాంద్యం పిల్లలకు బిస్కెట్లు, పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు ఎల్ భాస్కర్, ఆరీఫుల్లా, ప్రిన్సిపల్ గాయత్రి పాల్గొన్నారు.


మనోధైర్యంతో ముందుకు..



బధిర పాఠశాలలో మాట్లాడుతున్న జడ్జి హారీఫా షేక్

కుప్పం: బధిర విద్యార్థుల్లో మనోధైర్యం నింపి ముందుకు తీసుకెళ్లాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి హారీఫా షేక్ అన్నారు. మంగళవారం పట్టణ సమీపంలోని బధిర పాఠశాలలో విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ, బధిర విద్యార్థులు, మానసిక సమస్యలతో బాధపడున్న విద్యార్థులను అందరితోపాటు సమానంగా చూడాలన్నారు. మానసిక వైకల్యంతో ఉన్నవారిలో మనోస్థైర్యం నింపాలన్నారు. కార్యక్రమంలో బధిర పాఠశాల యాజమాన్యం గోవిందరాజులు పాల్గొన్నారు.















ఇసుక టిప్పర్ ఢీ : బొలెరో బోల్తా


ఇసుక టిప్పర్ ఢీకొనడంతో బోల్తా పడిన బొలెరో

చౌడేపల్లె: ఇసుక టిప్పర్ ఢీకొనడంతో బొలెరో వాహనం బోల్తా పడిన సంఘటన మంగళవారం చౌడేపల్లె- సోమల మార్గంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం..సోమల వైపు నుంచి వేపపిండి బస్తాలతో పుంగనూరుకు వెళ్తున్న బొలెరో వాహనం మార్గమధ్యంలో కడియాల కుంట సమీపంలో మరమ్మతులకు గురైంది. దీంతో వాహనాన్ని రోడ్డు పక్కన ఆపారు. ఇదేమార్గంలో రాజంపేట నుంచి చౌడేపల్లె వైపు ఇసుక లోడు తో వస్తున్న టిప్పర్ ఎదురుగా వస్తున్న బైక్‌ను తప్పించబోయి బొలెరోను ఢీకొంది. ఈ ప్రమాదంలో బొలెరో మూడు పల్టీలు కొట్టి రోడ్డు పక్కకు బోల్తా కొట్టింది. ఈ ఘటనలో ఇద్దరు డ్రైవర్లకు గాయాలైనట్టు తెలియవచ్చింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

'సురక్ష' వైద్యసేవలతో సరికొత్త ఒరవడి



శాంతిపురం : రోగులకు సురక్ష కిట్లను ఇస్తున్న అధికారులు, నాయకులు



గంగవరం : గండ్రాజుపల్లెలో..



పులిచెర్ల : వెంకటదాసరపల్లెలో కళ్లద్దాలను అందజేస్తున్న పోకల అశోక్‌కుమార్, సురేంద్రనాథరెడ్డి

పుంగనూరు: మండలంలోని బండ్లపల్లె సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని మెడికలాఫీసర్ డాక్టర్ సల్మా ఆధ్వర్యంలో నిర్వహించారు. చిన్నపిల్లల డాక్టర్ భరత్, మండల పీహెచ్‌సీల డాక్టర్లు సృజన, తేజశ్విని, కిరణ్మయి, వైద్య సిబ్బంది మొత్తం 266 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. మధుమేహం, రక్తపోటుతో 51 మంది బాధపడుతున్న గుర్తించారు. మందులు పంపిణీ చేశారు. 13 మందికి వ్యాధి నిర్ధారణ చేసి మెరుగైన వైద్యం కోసం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ శిబిరాన్ని ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. ప్రజల చెంతకే వైద్య సేవలు అందిస్తూ ప్రభుత్వం సరికొత్త ఒరవడి సృష్టిస్తోందన్నారు. ఎంపీడీఓ నారాయణ, పీకేఎం ఉడా చైర్మన్ వెంకటరెడ్డి యాదవ్, ఏఎంసీ చైర్మన్ అమరనాథరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ నాగరాజారెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ కొత్తపల్లె చెంగారెడ్డి, పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

29ఏ చింతమాకులపల్లెలో 332 మందికి..

చౌడేపల్లె: మండలంలోని 29 ఏ చింతమాకులపల్లెలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో 332 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు, కళ్లద్దాలను పంపిణీ చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్స్‌ను ఎంపీపీ రామమూర్తి, జెడ్పీటీసీ సభ్యుడు దామోదరరాజు పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ హైమావతి, వైస్ ఎంపీపీ నరసింహులు యాదవ్, ఎంపీటీసీ శ్రీరాములు, సచివాలయ మండల కన్వీనర్ రుక్మిణమ్మ, పీహెచ్‌సీ కమిటీ చైర్మన్ కళ్యాణ్, కో–ఆప్షన్ మెంబర్ సాధిక్ బాషా తదితరులు పాల్గొన్నారు.

గల్లావారిపల్లెలో 332 మందికి..

సోమల: మండలంలోని గల్లావారిపల్లెలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో వైద్యాధికారులు విజయలక్ష్మి, శివప్రతాప్, సోమేశ్వరరెడ్డి, శ్రీగ్నా 332 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. తొలుత శిబిరాన్ని ఎంపీపీ ఈశ్వరయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్లు అమాస మోహన్, నాగేశ్వరరావు ప్రారంభించి మాట్లాడారు. సర్పంచులు శ్రీదేవి, సౌజన్య, ఎంపీటీసీ సభ్యురాలు కళ్యాణి, జేసీఎస్ మండల కన్వీనర్ రాశెట్టి మధు, పంచాయతీ కార్యదర్శులు లోకేష్, సునీత, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వెంకట దాసరపల్లెల్లో 457మందికి..

పులిచెర్ల(కల్లూరు): గ్రామీణుల చెంతకే వైద్యసేవలను ప్రభుత్వం అందిస్తూ, వారి ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇస్తోందని టీటీడీ మాజీ పాలక మండలి సభ్యులు పోకల అశోక్‌కుమార్, ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి తెలిపారు. మండలంలోని వెంకటదాసరపల్లె సచివాలయంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. శిబిరంలో 457మందికి డాక్టర్లు జానకీరావు, వినాయక్, అనురాధ తదితరులు వైద్యపరీక్షలు చేశారు. అనంతరం కొందరికి కళ్లద్దాలను పంపిణీ చేశారు. సర్పంచ్ లక్ష్మి, ఎంపీటీసీ పోకల చంద్ర, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు నాగరాజ ప్రసాద్, ఎంపీడీఓ రాజశేఖర్, ఎంఈఓలు సిద్ధరామయ్య, తాతయ్య, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ నాద మునిరెడ్డి, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పలమనేరు నియోజకవర్గం

గండ్రాజుపల్లెలో 251మందికి..

గంగవరం: మండలంలో గండ్రాజుపల్లె–1 సచివాలయంలో నిర్వహించిన శిబిరంలో 251మందికి వైద్యాధికారులు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. 11మందిని ఆరోగ్యశ్రీకి రెఫర్ చేసినట్లు వైద్యాధికారి మల్లికార్జున్‌రెడ్డి తెలిపారు. 27మందికి కళ్లద్దాలు ఇవ్వనున్నట్లు చెప్పారు. సర్పంచ్ మల్లికార్జున, ఎంపీటీసీ భాస్కర్, స్పెషలిస్ట్ వైద్యులు మధుసూదనాచారి, రెడ్డిషబానా, సచివాలయ ఉద్యోగులు, అంగన్‌వాడీ వర్కర్లు, ఆశాలు, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

నాగిరెడ్డిపల్లెలో 284 మందికి..

పెద్దపంజాణి: మండలంలోని నాగిరెడ్డిపల్లె ఎంపీయూపీ పాఠశాలలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో 284 మందికి వైద్యాధికారులు సన్ని సంజయ్, దివ్య, మురళీకృష్ణ, మౌనిక వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఇద్దరిని ఆరోగ్యశ్రీకి రెఫర్ చేశారు. తొలుత శిబిరాన్ని జెడ్పీటీసీ సుష్మకీర్తి ప్రారంభించి మాట్లాడారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన స్టాల్‌ను సందర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్ కుమారమ్మ, వైస్ ఎంపీపీ ఆంజమ్మ, ఎంపీటీసీ సునంద, డీటీ ఫణికుమార్, ఎంఈఓ–2 తులసీరామ్, హెచ్ఎం బాబురెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి తమ్మిరెడ్డి, ఎంఆర్సీ సుధాకర్, సచివాలయ సిబ్బంది, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

లక్కనపల్లెలో 273మందికి..

బైరెడ్డిపల్లె: మండలంలోని లక్కనపల్లెలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో 273 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఎంపీపీ మొగశాల రెడ్డెప్ప, ఎంపీడీఓ రాజేంద్రబాలాజీ, తహసీల్దార్ కుమారస్వామి, వైద్యాధికారులు విజయ్‌చంద్ర, అరుణ్‌కుమార్, షాలిని, ఆరోగ్యసిబ్బంది, వీఆర్ఓ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కుప్పం నియోజకవర్గం

121పెద్దూరులో 219 మందికి..

శాంతిపురం: మండలంలోని 121 పెద్దూరులో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో 219 మంది రోగులను కుప్పం పీఈఎస్ ఆస్పత్రి వైద్య నిపుణులు పరీక్షించారు. మందులను అందజేశారు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ హరినాథ్, వైద్యులు వంశీకృష్ణ, ప్రసాద్, సుమలత, రాయ్, శివకుమారి, సర్పంచ్ వెంకట్రామరెడ్డి, ఎంపీటీసీ రవికుమార్, రెస్కో డైరెక్టర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

యామగానిపల్లెలో 285మందికి..

గుడుపల్లె: మండలంలోని యామగానిపల్లెలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో పీహెచ్‌సీ వైద్యులు యశ్వంత్ రెడ్డి. డిల్‌ఫిన్, వైద్యులు 285 మందికి వైద్య పరీక్షలు చేశారు. వీరిలో 25 మందికి కంటి పరీక్షలు నిర్వహించి కళ్లద్దాలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాసులు, ఎంపీటీసీ ఈశ్వర్, ఎంపీడీ తాజ్‌మస్రూర్, తహసీల్దార్ గుర్రప్ప ఈఓపీఆర్‌డి శంకర్, కార్యదర్శి శివశంకర్, మండల వైఎస్సార్ సీపీ కార్యదర్శి రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.



పుంగనూరు : బండ్లపల్లెలో..



పుంగనూరు: మందులు పంపిణీ చేస్తున్న వైద్యసిబ్బంది



సోమల: రోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ విజయలక్ష్మి



చౌడేపల్లె : కళ్లద్దాలను పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు





పెద్దపంజాణి : రోగులను పరీక్షిస్తున్న వైద్యాధికారి మురళీకృష్ణ, శిబిరానికి హాజరైన ప్రజలు



గుడుపల్లె : యామగానిపల్లెలో రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

క్లుప్తంగా

భక్తిప్రపత్తులతో పవిత్ర ప్రతిష్ఠ



ఆలయంలో స్వామివారికి పవిత్ర ప్రతిష్ఠ చేస్తున్న వేదపండితులు

గంగవరం: మండలంలోని టీటీడీ అనుబంధ కీలపట్ల శ్రీ కోనేటిరాయస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న పవిత్రోత్సవాల్లో భాగంగా రెండవ రోజు మంగళవారం పవిత్ర ప్రతిష్ఠ, సాయంత్రం కుంభారాధన, హోమాలు భక్తి ప్రపత్తులతో నిర్వహించారు. తొలుత ఉదయం స్వామివారిని సుప్రభాతసేవ సేవతో మేల్కొలిపి పలు కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేదపండితులు, ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

వంటపాత్రలు విరాళం



విరాళ పాత్రలను పరిశీలిస్తున్న ఈఓ చంద్రమౌళి, పెద్దిరెడ్డి తదితరులు

చౌడేపల్లె: శ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానంలో ప్రసాదాల తయారీకి కర్ణాటక రాష్ట్రం బెంగళూరుకు చెందిన శ్రీకాంత్ రూ.1.60లక్షల విలువ చేసే వంట పాత్రలను మంగళవారం ఆలయ ఈఓ చంద్రమౌళికి అందజేశారు. తన మొక్కు ఫలించినందుకు వీటిని ఇస్తున్నట్టు ఆయన చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, సోమల మల్లికార్జునరెడ్డి, సురేంద్రరెడ్డి, పాల ఏకరి కార్పొరేషన్ డైరెక్టర్ లడ్డూ రమణ, సింగిల్‌విండో చైర్మన్ రవిచంద్రారెడ్డి, డైరెక్టర్ రమేష్‌బాబు పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ



తనిఖీ చేస్తున్న ఎంఈఓ శ్రీరాములు

సోమల: స్థానిక ప్రాథమిక పాఠశాలను మంగళవారం ఎంఈఓ శ్రీరాములు తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన రికార్డులతో పాటు విద్యార్థుల హాజరు పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామ్మోహన్, షంషాద్ బేగం, ఇందిరాంబ, సురేష్ బాబు పాల్గొన్నారు.

ఆర్టీసీ కండక్టర్ నిజాయితీ



డబ్బును అందజేస్తున్న మేనేజర్ సుధాకరయ్య, కండక్టర్ వినాయకం

పుంగనూరు: ఓ ప్రయాణికుడు పోగొట్టుకున్న రూ.50వేలను విధి నిర్వహణలో ఉన్న కండక్టర్ గుర్తించి బాధితునికి అప్పగించారు. వివరాలు..పుంగనూరు డిపోలో ఆర్టీసీ కండక్టర్‌గా పని చేస్తున్న వినాయకం తిరుపతి–పుంగనూరు సర్వీసుకు మంగళవారం డ్యూటీకి వచ్చారు. మార్గమధ్యంలో ఓ సీటులో రూ.50వేలు పడి ఉండటం గుర్తించాడు. ఆ నగదును డిపో మేనేజర్ సుధాకరయ్యకు అందజేశారు. తాను ఇచ్చిన టికెట్ల ఆధారంగా ఆ సీటులో కూర్చున్న వ్యక్తి చంద్రగిరికి చెందిన చెంగల్రాయనాయుడుగా గుర్తించారు. ఆయనను పిలిపించి నగదును అందజేశారు. కండక్టర్‌ను డిపో మేనేజర్, బాధితుడు, సిబ్బంది అభినందించారు. కార్య క్రమంలో ఆర్టీసి కార్మిక సంఘ నాయకుడు కరీముల్లా, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డుపై దొరికిన ఐ-ఫోన్ పోలీసులకు అప్పగింత

చిత్తూరు అర్బన్: రూ.50 నోటు రోడ్డుపై దొరికితే అటూ ఇటూ చూసి జేబులో పెట్టుకుని వెళ్లిపోయే రోజులివి. అలాంటిది రూ.75 వేల విలువ చేసే ఐ-ఫోన్ దొరికితే..? అయినా సరే ఫోన్ తీసుకొచ్చి పోలీసులకు అప్పగించారు. వివరాలు..చిత్తూరులోని తోటపాళ్యంకు చెందిన సురేష్ గాంధీరోడ్డులోని ఓ బ్యాంకులో పనిచేస్తున్నాడు. సోమవారం రాత్రి ఇంటికి వెళుతుండగా రోడ్డుపై ఓ ఫోన్ కనిపించింది. దానిని తీసుకుని అక్కడే ఎదురుచూశాడు. ఎవరూ రాకపోవడంతో మంగళవారం ఉదయం మంగళవారం ఉదయం వన్‌టౌన్ సీఐ విశ్వనాథరెడ్డికి ఆ ఫోన్ అప్పగించారు. అప్పటికే కొంగారెడ్డిపల్లెకు చెందిన భూపతి అనే వ్యక్తి పోలీస్ స్టేషన్‌కు వచ్చాడు. రూ.75 వేల విలువ చేసే ఐ-ఫోన్‌ను తన సోదరి బహుమతిగా ఇచ్చిందని, గణేష్ నిమజ్జన ఉత్సవంలో దీన్ని పోగొట్టుకున్నట్టు బాధితుడు పేర్కొన్నాడు. ఫోన్‌ను సురేష్ చేతుల మీదుగా భూపతికి అందచేశారు. నిజాయితీగా ఫోన్ తీసుకొచ్చి స్టేషన్‌లో అప్పగించడంతో సీఐ, సురేష్‌ను అభినందించారు.

రాష్ట్ర స్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపిక





హేమనిధి, కార్తిక్



కందూరు ఉన్నత పాఠశాలలో విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

సోమల: రాష్ట్ర స్థాయి అండర్–14 త్రోబాల్ పోటీలకు సోమల, కందూరు ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఎంపికయ్యారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా జట్టు సెలెక్షన్స్ సోమవారం నగరి మండలం ఏకాంబరకుప్పంలో నిర్వహించారు. అండర్–14 బాలబాలికల జట్టుకు సోమల ఉన్నత పాఠశాల 9 వ తరగతి చదువుతున్న హేమనిధి, కార్తిక్(స్టాండ్‌బై), కందూరు ఉన్నత పాఠశాల విద్యార్థులు ఫైజా, హేమశ్రీ, మణికంఠ, సాయి ప్రతిభ చాటి ఎంపికయ్యారని హెచ్ఎంలు తుంగా నాగరాజ, వెంకటరమణారెడ్డి మంగళవారం తెలిపారు. త్వరలో నంద్యాలలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీలలో వీరు పాల్గొంటారని ఫిజికల్ డైరెక్టర్లు కరుణానిధి, చిన్నబ్బ తెలిపారు. వీరిని టీచర్లు అభినందించారు.

ఆకట్టుకున్న బొమ్మలకొలువు



బొమ్మల కొలువు ముందు ఉపాధ్యాయులు

వి.కోట: పట్టణంలోని బీసీ బాలికల వసతి గృహంలో మంగళవారం ముందస్తు దసరా వేడుకలను సంక్షేమాధికారిణి ఉమాదేవి నిర్వహించారు. విద్యార్థినులు ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు అందరినీ ఆకట్టుకుంది. ఆ బొమ్మల కొలువులోని దేవతామూర్తులకు పూజలు చేశారు. సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల విశిష్టత గురించి ఉమాదేవి వివరించారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

భగవద్గీతపై విద్యార్థులకు అవగాహన

బైరెడ్డిపల్లె: స్థానిక జెడ్పీ బాలుర, బాలికల ఉన్నత పాఠశాల, చిన్నచల్లారగుంట, లక్కనపల్లె జెడ్పీ హైస్కూల్లో మంగళవారం చిన్మయమిషన్ ఆధ్వర్యంలో స్వామినీ శ్రియానంద వినీతాచైత్ర విద్యార్థులకు భగవద్గీతపై అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ, పవిత్ర గ్రంథమైన భగవద్గీత పారాయణం చేయడం చిన్నతనం నుంచే అలవరచుకోవాలని కోరారు.

భగవద్గీత ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపుతుందని, సమస్యలెదురైతే ఎలా ఎదుర్కోవాలో చెబుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో హెచ్ఎంలు విశ్వనాథయ్య, సుల్తాన్, రామాంజులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న వినీతాచైత్ర

విద్యార్థులకు వైద్య పరీక్షలు



విద్యార్థులను పరీక్షిస్తున్న డాక్టర్ అల్తాఫ్ హుస్సేన్

రామకుప్పం: మండలంలోని బల్ల ఎంపీపీ పాఠశాలలో విజలాపురం పీహెచ్‌సీ వైద్యాధికారి అల్తాఫ్ హుస్సేన్ విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. రెండు రోజులుగా విద్యార్థులకు కండ్లకలగ ఉండడంతో చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ సూచనతో వైద్య బృందం వారిని పరీక్షించింది. కండ్లకలగ వ్యాధిపై అవగాహన కల్పించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేసింది. సర్పంచ్ విజయ్, ఎంపీటీసీ సభ్యురాలు పెరితాయమ్మ, నేతలు శంకర్,చంద్రప్ప, విట్టల్‌రావు పాల్గొన్నారు.

ధన్యవాదాలు కలెక్టర్ సార్!

చిత్తూరు కలెక్టరేట్ : ఎన్నో ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమకు ఉద్యోగోన్నతులు కల్పించారంటూ వీఆర్ఓలు కలెక్టర్ షణ్మోహన్‌కు ధన్యవాదాలు తెలిపారు. జిల్లా వీఆర్ఓల అసోసియేషన్ అధ్యక్షుడు బాలాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి పద్మనాభం, సభ్యులు మంగళవారం కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. వారు మాట్లాడుతూ, వీఆర్ఓ కేడర్ నుంచి సీనియర్ అసిస్టెంట్ కేడర్ ఉద్యోగోన్నతులకు ఎన్నో ఏళ్ల నిరీక్షించామన్నారు. ప్రభుత్వం, ఉన్నతాధికారుల చొరవతో తమకు ఇప్పుడుత న్యాయం చేశారన్నారు. అనంతరం కలెక్టర్‌ను సన్మానించారు. కార్యక్రమంలో ఉద్యోగోన్నతులు పొందిన వీఆర్వోలు, సంఘ నాయకులు పాల్గొన్నారు.

















హ్యాపీ బర్త్‌డే సార్!



మంత్రి పెద్దిరెడ్డికి ముందస్తుగా జన్మదిన శుభాకాంక్షలు చెబుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పలమనేరు: మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జన్మదినం పురస్కరించుకుని వైఎస్సార్‌సీపీ నేతలు, ప్రజాప్రతినిధులు విజయవాడలోని ఆయన కార్యాలయంలో మంగళవారం ఆయనకు పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ భరత్, డీసీసీబీ చైర్మెన్ మొగసాల రెడ్డెమ్మ, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి, రాజంపేట పరిశీలకులు భైరెడ్డిపల్లి క్రిష్ణమూర్తి, అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం పరిశీలకులు ఎమ్మార్సీ రెడ్డి, శింగనమల పరిశీలకులు వల్లివేడు రాజారెడ్డి, పలమనేరు ఏఎంసీ చైర్మన్ హేమంత్‌కుమార్ రెడ్డి, నాయకులు క్యూడీఎస్ రాజేష్ తదితరులున్నారు.

సమస్యల్ని సామరస్యంగా పరిష్కరించుకోవాలి



గ్రామస్తులతో చర్చిస్తున్న ఎంపీపీ యువరాజు

వి.కోట: గ్రామాల్లో నెలకొన్న చిన్నపాటి సమస్యలను గ్రామస్తులు సామరస్యంగా పరిష్కరించుకోవాలని ఎంపీపీ యువరాజు హితవు పలికారు. మంగళవారం మండలంలోని తిమ్మరాజుపురంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. అయితే ఆ రోడ్డు ప్రదేశంలో తనకు పట్టా ఉందని ఓ వ్యక్తి ఆక్షేపించి పనులను నిలుపుదల చేయించాడు. ఇది తెలుసుకున్న ఎంపీపీ అక్కడికి వెళ్లి గ్రామస్తులతో మాట్లాడారు. సర్వే చేయించి రోడ్డు పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీఇచ్చారు. అలాగే వీధిలైట్లు వెలగడం లేదని, మురుగు కాలువలు నిర్మించాలని గ్రామస్తులు ఎంపీపీని కోరారు. సమస్యలను పరిష్కరించాలని స్థానిక ప్రజాప్రతినిధులను ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో వైస్ సర్పంచ్ లోకేష్, ఎంపీటీసీ, ముఖ్యనేతలు వెంకటమణరెడ్డి, బాలవర్ధన్, చంద్రప్ప, విశ్వనాథ్, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు

రొంపిచెర్ల: అంగన్‌వాడీ కేంద్రాలలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను సద్వినియోగం చేసుకోవాలని పీహెచ్‌సీ డాక్టర్ దినేష్ కుమార్ నాయక్ అన్నారు. అయన మంగళవారం పీహెచ్‌సీలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భవతులకు వైద్య పరీక్షలు చేశారు. మందులు పంపిణీ చేసి ఆయన మాట్లాడారు. వైఎస్సార్ ఆసరా మొదటి కాన్పు పీఎంఎంవీవై పథకంలో రూ.5వేలు ఆర్థిక సాయం చేస్తారని, దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ ఆస్పత్రులలో కాన్పులు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ రిజ్వాన్, సీహెచ్ఓ కాంతమ్మ, మండల ఆరోగ్య విద్యాధికారి రాజేశ్వరి, ఆరోగ్య సిబ్బంది గీతాశ్రీ, భారతి, గాయత్రి, వెంకటేశ్వరి, సుచిత్ర పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం స్వాధీనం - ఇద్దరి అరెస్ట్




కర్ణాటక మద్యం ప్యాకెట్లు, నిందితుల అరెస్ట్ చూపుతున్న సెబ్ పోలీసులు

పలమనేరు: ఇద్దరిని అరెస్ట్ చేసి కర్ణాటక మద్యం స్వాధీనం చేసుకున్నట్టు డీటీఎఫ్ ఎస్ఐ మాధవస్వామి మంగళవారం తెలిపారు. ఆయన కథనం.. కాళికమ్మ ఆలయ క్రాస్ వద్ద బైరెడ్డిపల్లె మండలం కురబూరుకు చెందిన భాస్కర్(17)నుంచి 480, పట్టణంలోని కొత్తపేటలోని తన ఇంట్లో కర్ణాటక మద్యం విక్రయిస్తున్న వెంకటేష్(32) వద్ద 40 మొత్తం 540 టెట్రా ప్యాకెట్లను సీజ్ చేసి అరెస్ట్ చేశారు. కర్ణాటక రాష్ట్రంలోని కుక్కలదొడ్డి వైన్స్ నుంచి మద్యాన్ని తెచ్చి అధిక ధరలకు వీరు విక్రయిస్తున్నట్టు తేలిందన్నారు. దాడుల్లో ఎస్ఐలు, సిబ్బంది శ్రీనాథ్ రెడ్డి, గౌతమ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బస్ టికెట్‌తో బహుమతులు

పుంగనూరు: పుంగనూరు ఆర్టీసీ డిపో బస్సుల్లో ప్రయాణించే వారికి బహుమతులు ఇవ్వనున్నట్లు మేనేజర్ సుధాకరయ్య మంగళవారం తెలిపారు. డిపో నుంచి రాయచోటి, సోమల, కలికిరి, కలకడ బస్సుల్లో ప్రయాణించే వారు కొనుగోలు చేసిన టికెట్ల వెనుక వైపు పేరు, ఊరి పేరు, సెల్ నంబర్ రాసి డ్రైవర్ వెనుక ఏర్పాటు చేసిన బాక్సులో వేయాలన్నారు. వీటిని ప్రతి నెల 1వ తేదీన లక్కీ డిప్ తీసి ముగ్గురికి బహుమతులు అందజేస్తామన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థికసాయం అందజేస్తున్న సర్పంచ్ రాజ్‌గోపాల్

రామకుప్పం: మండలంలోని బగళనత్తం గ్రామానికి చెందిన సుబ్బన్న మంగళవారం మృతి చెందాడు. ఇది తెలుసుకున్న ఎమ్మెల్సీ భరత్ స్థానిక సర్పంచ్ రాజ్‌గోపాల్ ద్వారా మృతుడి కుటుంబానికి రూ.10వేలను అందజేశారు. పార్టీ ప్రచార కార్యదర్శి కేశవరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.








జననేతకు
జన్మదిన
శుభాకాంక్షలు
నిగర్వి, నిరాడంబరులు, స్నేహశీలి,
ప్రజల మనిషి, మనుషుల్లో దేవుడు
పేదల పెన్నిధి, ఆత్మబంధువు మా పెద్దాయన
శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గారికి
మా హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు
మీరు ఇలాంటి జన్మదిన వేడుకలు
మరెన్నో జరుపుకోవాలని
మనసారా భగవంతుని కోరుకుంటూ..
శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గారు
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్, అటవీ, పర్యావరణం
సైన్స్ & టెక్నాలజీ, భూగర్భ గనుల శాఖామాత్యులు
శీలం గణేష్
YSRCP సీనియర్ నాయకులు
సోమల మండలం


LEADER
LEADER
మా అన్న గారికి
జన్మదిన శుభాకాంక్షలు
అందరి శ్రేయస్సుకోసం కృషిచేస్తూ...
నియోజకవర్గంలోనే కాకుండా ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా
పెద్దన్న పాత్ర పోషిస్తున్న మనసున్న మహారాజు
మా "పెద్దిరెడ్డి అన్న" గారు
నేడు జన్మదిన వేడుకలు
జరుపుకోంటున్న శుభసందర్భముగా వారికి
హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.....
శ్రీ అభీష్టద మృత్యుంజయేశ్వర స్వామి" వారి
కృపాకటాక్షములు మీకు మీ కుటుంబసభ్యులకు
ఎల్లవేళలా ఉండాలని... భవిష్యత్తులో మరిన్ని
ఉన్నత పదవులు అధిరోహించాలని మనసారా కోరుకుంటూ....
జన్మదిన శుభాకాంక్షలతో.....
మీ రాధాకృష్ణ
శ్రీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి గారు
వై.యస్.ఆర్.సీ.పీ. లోక్ సభాపక్షనేత,
రాజంపేట ఎం.పి.
యస్.రాధాకృష్ణ
చిత్తూరు
శ్రీ డా॥ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గారు
విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ
మరియు గనుల శాఖామాత్యులు
శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గారి
అభిమాన సంఘం, వైఎస్సార్‌సీపీ, ఆంధ్రప్రదేశ్

క్లుప్తంగా

మంత్రి పెద్దిరెడ్డికి వినాయకుడి లడ్డూ ప్రసాదం



మంత్రి పెద్దిరెడ్డికి లడ్డూ ప్రసాదం అందజేస్తున్న శైలజాచరణ్ రెడ్డి దంపతులు

కాణిపాకం(యాదమరి): కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారి వద్ద ఉంచిన 21 కిలోల లడ్డూ ప్రసాదాన్ని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి అందజేశారు. ఈ లడ్డూను బ్రహ్మోత్సవాల చివరి రోజుల వేలం వేశారు. అగరంపల్లెకు చెందిన శైలజాచరణ్ రెడ్డి దంపతులు రూ.1.28 లక్షలకు దక్కించుకున్నారు. మంగళవారం తిరుపతిలోని మంత్రి నివాసంలో ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిసి స్వామివారి లడ్డూ ప్రసాదం, చిత్రపటాన్ని అందజేశారు. వారి వెంట ఆలయ మాజీ చైర్మన్ జగన్నాథరెడ్డి, సురేష్ ఉన్నారు.

టెన్త్ ఫెయిలైన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించండి



మెకానికల్ షెడ్‌లో పనిచేస్తున్న విద్యార్థితో మాట్లాడుతున్న డీఈఓ విజయేంద్రరావు

బంగారుపాళెం: పదోతరగతి ఫెయిలైన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని డీఈఓ విజయేంద్రరావు సూచించారు. మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలను మంగళవారం సాయంత్రం సమగ్ర శిక్ష అడిషినల్ ప్రాజెక్టు అధికారి వెంకట్రామిరెడ్డితో కలసి ఆయన సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులకు నిర్వహిస్తున్న పరీక్షల తీరును పరిశీలించారు. విద్యాసంవత్సరంలో సిలబస్ గురించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. గత రెండేళ్లలో పదో తరగతి ఫెయిలైన విద్యార్థులతో పరీక్ష ఫీజు కట్టించేలా సీఆర్పీలు, ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలన్నారు. బంగారుపాళెంలో టెన్త్ ఫెయిలైన స్కూటర్ మెకానికల్ షెడ్డులో పనిచేస్తున్న విద్యార్థిని గుర్తించి, అక్కడికి వెళ్లి విద్యార్థికి కౌన్సెలింగ్ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంఈఓలు నాగేశ్వరరావు, రమేష్‌బాబు పాల్గొన్నారు.

మట్కా కేసులో ముగ్గురి అరెస్టు



నిందితులను అరెస్టు చూపుతున్న సీఐ

నగరి : మట్కా కేసులో ముగ్గురిని అరెస్టు చేసినట్లు సీఐ సురేష్ తెలిపారు. సీఐ కథనం మేరకు.. మున్సిపాలిటీలోని కరకంతాపురం – తెరణి జంక్షన్ వద్ద ఉన్న మర్రిచెట్టు వెనుక మట్కా జరుగుతున్నట్లు మంగళవారం సాయంత్రం పోలీసులకు సమాచారం అందింది. దీనిపై స్పందించిన సీఐ తన సిబ్బందితో కలిసి ఆప్రాంతంలో దాడులు చేశారు. ఆ సమయంలో అక్కడ మట్కా ఆడుతున్న పుదుపేటకు చెందిన టి. బాలాజీ (28), జేపీ సుబ్రహ్మణ్యం (51), ఏకాంబరకుప్పం ప్రాంతానికి చెందిన ఓ.పురుషోత్తం (45)ను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి మట్కా రాసిన స్లిప్పులు, చార్ట్ బోర్డ్‌తో పాటు నగదు రూ. 2 లక్షల నగదు స్వాధీనం చేసుకుని, రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

అల్ట్రా స్కానింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లా వ్యాప్తంగా అల్ట్రా స్కానింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా పెట్టాలని కలెక్టర్ షణ్మోహన్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా పీసీపీఎన్‌డీటీ చట్టం అమలుపై సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పీసీపీఎన్‌డీటీ (గర్భస్థ శిశు లింగ నిర్ధారణ చట్టం) పకడ్బందీగా అమలు చేయాలన్నారు. జిల్లాకు సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న అల్ట్రా స్కానింగ్ కేంద్రాలపై నిఘా పెంచాలన్నారు. చట్ట ఉల్లంఘనకు పాల్పడేవారిని గుర్తించి నివేదిక అందజేయాలన్నారు. స్కానింగ్ యంత్రాల దుర్వినియోగాన్ని అరికట్టడానికి అంతరాష్ట్ర చెక్ పోస్టుల వద్ద తనిఖీలు ముమ్మరం చేయాలన్నారు. జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్, పోలీస్ శాఖలను సమన్వయం చేసుకోవాలన్నారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్ మెడికల్ షాపుల తనిఖీల నివేదిక ప్రతి నెలా సమర్పించాలని ఆదేశించారు. పుట్టబోయే శిశువుల లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట విరుద్ధం అనే విషయంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఆర్‌ఎంపీలందరికీ జిల్లాస్థాయిలో ఒక అవగాహన సమావేశాన్ని ఏర్పాటు చేయాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు స్కానింగ్ సెంటర్లను నిత్యం తనిఖీలు చేయాలని చెప్పారు. భ్రూణ హత్యల నివారణలు పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఎంఅండ్‌హెచ్‌ఓ ప్రభావతి, జిల్లా ఒకటో న్యాయస్థానం అదనపు న్యాయాధికారి రమేష్, జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ అధికారి వెంకటప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ షణ్మోహన్.

కాలుష్యనియంత్రణకు పకడ్బందీగా చర్యలు

జిల్లాలో కాలుష్యనియంత్రణకు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో కాలుష్య మండలి సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ సమతుల్యతను పాటించేందుకు వివిధ శాఖల పనితీరు నివేదికలను ఈ నెల 15వ తేదీలోపు అందజేయాలన్నారు. కాలుష్య నియంత్రణ, బయోవేస్ట్ విషయంలో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలను తప్పనిసరిగా అమలు చేయాలన్నారు. వాతావరణ కాలుష్యం తగ్గించేందుకు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ వివిధ శాఖల నుంచి నివేదికలు కోరుతోందన్నారు. మొదట జిల్లా సమాచారం మున్సిపల్ ప్రాంతాలలో వేస్ట్ మేనేజ్మెంట్‌కు సంబంధించి పాటిస్తున్న విధానం వివరాలు, వాతావరణ కాలుష్యం, నీటి కాలుష్యం, ఇండస్ట్రియల్ వాటర్ వేస్ట్, మైనింగ్ యాక్టివిటీకి సంబంధించిన శాఖల నివేదికలను ఈ నెల 15వ తేదీలోపు అందజేయాలన్నారు. నివేదికల సేకరణలో ఏవైన సమస్యలుంటే సంబంధిత శాఖల అధికారులు చర్చించుకోవాలని తెలిపారు. జిల్లాలోని ఆస్పత్రుల్లో వేస్ట్‌మేనేజ్‌మెంట్ ఏఏ ప్రాంతాలకు పంపుతున్నారో పూర్తి నివేదిక అందజేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కాలుష్య మండలి ఈఈ నరేంద్రబాబు, ఏడీ మధుసూదన్, మైన్స్ డీడీ ప్రసాద్, డీటీసీ నిరంజన్, డీపీఓ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీల సుస్థిర అభివృద్ధికి కృషి



మాట్లాడుతున్న జెడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి

పలమనేరు/గంగవరం: పలమనేరు రెవెన్యూ డివిజన్‌లోని పంచాయతీల అభివృద్ధికి కృషి చేద్దామని చిత్తూరు జెడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి సూచించారు. పట్టణ సమీపంలోని మదర్ థెరీసా ఇంజినీరింగ్ కళాశాలలో పీడీఐ(పంచాయతీ డెవలప్‌మెంట్ ఇండెక్స్)పై డివిజనల్ కమిటీ మోనిటరింగ్ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పంచాయతీల సుస్థిర అభివృద్ధికి నిర్దేశించుకున్న లక్ష్యాలను పూర్తి చేసి, ఆ వివరాలను సంబంధిత యాప్‌లో నమోదు చేయాలన్నారు. గ్రామీణ స్థాయిలో సుస్థిర అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం విధివిధాలను రూపొందించిందన్నారు. గ్రామాల్లో పేదరిక నిర్మూలన, ఆరోగ్యకర జీవనం, తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్యం, సామాజిక భద్రత, మౌళిక వసతులు తదితర అంశాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఇందుకు సంబంధించి మండల, నియోజకవర్గ, డివిజన్, జిల్లాస్థాయి సంఘాలను ఏర్పాటు చేశారన్నారు. డివిజనల్ స్థాయిలో మానిటరింగ్ కోసం డీఎల్‌పీఓ చైర్మన్ డివిజనల్ అధికారులు సభ్యులుగా ఉంటారని ఆయన తెలిపారు. మండల స్థాయిలో డేటా వ్యాలిడేషన్ కమిటీకి చైర్మన్‌గా సంబంధిత ఎంపీడీఓలు వ్యవహరిస్తారన్నారు. పంచాయతీల వారీగా సేకరించిన సమాచారాన్ని సంబంధిత డిజిటల్ అసిస్టెంట్లు ఆయా పోర్టల్ల ద్వారా అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు. ఇదే కాపీని ఆయా పంచాయతీ కార్యదర్శులకు అందజేయాలన్నారు. దీని ద్వారా వారు గ్రామసభలో ఆమోదం తెలుపాల్సి ఉంటుందన్నారు. ఆపై బ్లాక్‌లెవెల్ ఆమోదం జరుగుతుందని ఆయన తెలిపారు. గ్రామస్థాయిలో వివరాలు ఈనెల 12వ తేదీలోపు, ఆపై వ్యాలిడేషన్ ప్రక్రియ ఈనెల 25లోపు జరిగి మొత్తానికి ఇందుకు సంబంధించిన పూర్తి సర్వే ఈనెలాఖరుకు పూర్తి కావాల్సి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో డీపీఓ లక్ష్మి, పలమనేరు ఆర్డీఓ శివయ్య, డీఎల్‌పీఓ ఉమావాణి, డిస్టిక్ కోఆర్డినేటర్ షణ్ముగం తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల సమస్యల పరిష్కారానికి చర్యలు




వైద్యఆరోగ్య శాఖ అధికారుల సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ షణ్మోహన్ , సమీక్షలో పాల్గొన్న డాక్టర్లు, ఏఎన్‌ఎంలు.

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లాలోని గిరిజనుల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ షణ్మోహన్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో పలు శాఖల అధికారులతో వరుస సమీక్ష సమావేశాలు నిర్వహించారు. గిరిజన, రెవెన్యూ శాఖాధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గిరిజనులు నివసిస్తున్న ప్రాంతాల్లో సమస్యలను మండలాల వారీగా సేకరించాలన్నారు. గంగవరం మండలం కుయ్యావంకలో నివసిస్తున్న 18 మంది గిరిజనులకు ఇళ్ల పట్టాలను మంజూరు చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఆ ప్రాంతంలో ఏనుగులు ఎక్కువగా సంచరిస్తున్నందున వారికి భద్రత ఉండేలా కాలనీ చుట్టూ కందకం ఏర్పాటు చేసేందుకు ట్రికార్ నుంచి అనుమతి పొందుతామన్నారు. ఇప్పటివరకు ఆ ప్రాంతంలో నివసిస్తున్న 15 మంది గిరిజనులకు ఆర్‌ఓఎఫ్‌ఆర్ పట్టాలు ఇచ్చారన్నారు. వాటికి హద్దులు వెంటనే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పలమనేరుకు సమీపంలోని సాంబార్‌పూర్ గ్రామానికి రోడ్డు ఏర్పాటుకు 0.95 హెక్టార్ల భూమిని ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అటవీశాఖ అధికారి చైతన్య కుమార్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు, డీఆర్వో రాజశేఖర్, ఆర్డీఓలు రేణుక, శివయ్య, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు లక్ష్మీప్రసన్న, కిరణ్మయి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి మూర్తి తదితరులు పాల్గొన్నారు.

హంద్రీనీవా పనుల్లో సమస్యలు పరిష్కరించండి

హంద్రీనీవా కాలువ పనుల సమస్యలు వెంటనే పరిష్కరించేలా అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. కుప్పం బ్రాంచ్ కెనాల్ పురోగతిపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జేసీ శ్రీనివాసులు, హంద్రీనీవా ఎస్‌ఈ రాజగోపాల్, కుప్పం బ్రాంచ్‌కెనాల్ ఈఈ రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

మాతాశిశుమరణాల నివారణకు చర్యలు

జిల్లాలో మాతా శిశు మరణాల నివారణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని కలెక్టర్ షణ్మోహన్ వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. గత రెండు నెలల్లో జిల్లాలో జరిగిన మాతా శిశు మరణాలపై మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మాతాశిశు మరణాల తగ్గింపుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. కేసుల వారీగా వైద్యాధికారులు, ఏఎన్‌ఎంలు, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సమీక్షలో డీసీహెచ్‌ఎస్ రాజశేఖర్‌రెడ్డి, డీఐవో రవిరాజు తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర త్రోబాల్ జట్టుకు పరమేశ్వరమంగళం విద్యార్థి

పుత్తూరు రూరల్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ త్రోబాల్ అండర్–14 రాష్ట్రస్థాయి పోటీలకు పుత్తూరు మండలం పరమేశ్వరమంగళం జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి పి.తిమోత్తి ఎంపికైనట్లు హెచ్ఎం ఎ.చంద్రశేఖర్‌శెట్టి తెలిపారు. మంగళవారం పాఠశాలలో జరిగిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ నగరి మండలం ఏకాంబరకుప్పంలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో తిమోత్తి ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రజట్టుకు ఎంపికైనట్లు తెలిపారు. నంద్యాల జిల్లాలో జరిగే రాష్ట్ర పోటీల్లో పాల్గొననున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పీడీ నందకుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



తిమోత్తిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ఉరివేసుకుని యువకుడి మృతి

చంద్రగిరి: ఉరివేసుకుని యువకుడు మృతి చెందిన ఘటన చంద్రగిరి పంచాయతీ, ఇందిరమ్మ కాలనీలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల మేరకు.. చంద్రగిరి ఇందిరమ్మ కాలనీకి చెందిన ఈశ్వర్‌రెడ్డి, సరళ దంపతుల కుమారుడు ధనుంజయులు అలియాస్ పండు(26) పెయింటర్. మూడేళ్ల క్రితం కావేరి అనే యువతితో ధనుంజయులుకు వివాహమైంది. వీరికి రెండేళ్ల పాప ఉంది. ఈ క్రమంలో ధనుంజయులు జల్సాలకు అలవాటుపడి మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో తరచూ ఇంట్లో గొడవలు జరుగుతూ ఉండేవి. సోమవారం రాత్రి మద్యం సేవించి ఇంటికి వచ్చిన ధనుంజయులు కుటుంబ సభ్యులతో గొడవకు దిగాడు. ఈ క్రమంలో మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యానుకు ఉరివేసుకుని తనువు చాలించాడు. దీనిపై పోలీసులను సంప్రదించగా, తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

వెంకటగిరి రూరల్: ఇంట్లో అనుమానాస్పదంగా వ్యక్తి మృతి చెందిన ఘటన పట్టణంలోని బంగారుపేటలో మంగళవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం.. కలువాయి మండలం, కనుపూరుపల్లి గ్రామానికి చెందిన బొమ్మన నాగార్జున (35), బంగారుపేటకు చెందిన మౌనిక భార్యాభర్తలు. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. మద్యానికి బానిసైన నాగార్జున తరచూ భార్యతో గొడవపడేవాడు. భర్త వేధింపులు భరించలేక భార్య మౌనిక పుట్టింటికి వెళ్లిపోయింది. ఈ క్రమంలో నాగార్జున కూడా బంగారుపేటలోనే మరో ఇంటిని అద్దెకు తీసుకుని నివాసముంటున్నాడు. గత శనివారం నాగార్జున అనారోగ్యానికి గురికావడంతో భార్య మౌనిక, ఆమె తల్లి బంగారుపేట పీహెచ్‌లో వైద్య పరీక్షలు చేయించారు. ఆపై నాగార్జున ఉండే నివాసం వద్దకు తీసుకొచ్చి వదిలిపెట్టారు. అప్పటి నుంచి నాగార్జున కనిపించకుండా పోయాడు. అనుమానంతో మౌనికతల్లి నాగార్జున ఉండే నివాసం వద్ద పరిశీలించగా అతను మృతిచెంది ఉన్నాడు. ఈ మేరకు పోలీసులకు సమాచారం అందించారు. కేసు దర్యాప్తులో ఉంది.

క్లుప్తంగా

పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



మంత్రి పెద్దిరెడ్డితో ఎమ్మెల్యే ఎంఎస్ బాబు, మోహన్ రెడ్డి

పూతలపట్టు(యాదమరి): పార్టీ కార్యక్రమాలు, పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని విద్యుత్, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు, కాణిపాకం ఆలయ తాజా మాజీ చైర్మన్ మోహన్‌రెడ్డికి సూచించారు. మంగళవారం ఉదయం విజయవాడలోని మంత్రి చాంబర్‌లో వారు పెద్దిరెడ్డిని కలిశారు. ఆయనకు ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించారు.

టీడీపీ నేతల ప్రవర్తన హేయం

- ఓటమి భయంతోనే ఎమ్మెల్సీపై నిందలు
- విమర్శలు మితిమీరితే ఊరుకునేది లేదు



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్

కుప్పం: ఫేక్ అకౌంట్‌ను అడ్డుపెట్టుకుని టీడీపీ నేతలు ప్రవర్తిస్తున్న తీరు హేయమని కుప్పం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ మండిపడ్డారు. ఎమ్మెల్సీ భరత్ ఫేస్‌బుక్ అకౌంట్‌లో మహిళలతో అసభ్యకరంగా ప్రవర్తించినట్లు పోస్టింగ్ పెట్టారని ఆరోపిస్తూ కొందరు టీడీపీ మహిళా నాయకులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంపై ఆయన మండిపడ్డారు. మంగళవారం ఎమ్మెల్సీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెలీ భరత్ కుప్పంలో స్థిరపడి ఏడేళ్లు గడుస్తున్నా ఏ మహిళను అసభ్యకరంగా మాట్లాడిన సందర్భం లేదన్నారు. ఫేస్‌బుక్‌లో ఎమ్మెల్సీ పేరిట ఫేక్‌అకౌంట్‌లో వచ్చినా పోస్టింగ్ ఆధారంగా కొందరు మహిళలు ఇష్టానుసారంగా మాట్లాడడం సబబుకాదన్నారు. ఐఏఎస్ అధికారి కుమారుడు, ఐపీఎస్ అధికారి అల్లుడైన భరత్ ఎంతో సంప్రదాయ కుటుంబంలోని తండ్రి ఆశయాలకు అనుగుణంగా రాజకీయాల్లో వచ్చిన వ్యక్తి అన్నారు. మహిళలంటే గౌరవం అభిమానం ఉన్న ఎమ్మెల్సీపై నిందలు మోపడం మంచిదికాదన్నారు. భవిష్యత్తులో కుప్పంలో భరత్ చేతిలో ఓడిపోతామనే భయంతో కొందరు మహిళలను రెచ్చగొట్టి నిందలు వేసి, కుప్పం నియోజకవర్గంలో సానుభూతి సంపాదించడం కోసం ఇలాంటి పనులు చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలతో మహిళల పక్షపాతి ప్రభుత్వంగా ప్రజలు ఆదరిస్తున్నారని, టీడీపీ ప్రలోభాలకు ఎవరు మోసపోరన్నారు. నిజానిజాలు తెలుసుకోకుండా మాట్లాడితే నాలుక కోస్తామని హెచ్చరించారు. ఏఎంసీ చైర్మన్ విద్యాసాగర్ మాట్లాడుతూ కుప్పం టీడీపీ నాయకులు ఇంత దిగజాడురు రాజకీయాలు పాల్పడతారని ఊహించలేదన్నారు. ఫేక్ అకౌంట్ లో వచ్చినా మెసేజ్‌ను చూసి, నిజమా? కాదా అని తెలుసుకోకుండా మచ్చలేని, మంచితనానికి చిరునామా అయిన ఎమ్మెల్సీ భరత్‌పై నిందలు వేయడం సహించరానిదన్నారు. టీడీపీ నాయకులకు చేతకాక మహిళలతో తప్పుడు మెసేజ్ చూపి ఫిర్యాదు చేయడం తగదన్నారు. తమ నాయకులు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్సీ భరత్‌పై ఇస్టానుసారంగా ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని, తగురీతిలో బుద్ధి చెప్పి తీరుతామన్నారు. కౌన్సిలర్ మాధవి మాట్లాడుతూ టీడీపీ మహిళలు వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఎమ్మెల్సీ భరత్‌పై ఫిర్యాదు చేయడం తగదన్నారు. అంతేకాకుండా రాజకీయాల కోసం ఇంట్లో ఉన్నా ఆడవారి గురించి మాట్లాడడం సంస్కారం కాదన్నారు. దూషణలు, నిందలు ఒకస్థాయి వరకే ఉంటే మంచిదని, మితిమీరిపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు నాగరాజ్, భాగ్యరాజ్, రంగయ్య, సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం



చెక్కు అందజేస్తున్న దాత ఆనందరెడ్డి

కాణిపాకం(యాదమరి): కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామివారికి చంద్రగిరి మండలం ఎర్రేపల్లె గ్రామానికి చెందిన ఆనందరెడ్డి రూ.లక్ష విరాళం అందజేశారు. దాత కుటుంబ సభ్యులకు ఆలయ ఏఈఓ ఎస్వీ కృష్ణారెడ్డి స్వామివారి దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. సూపరింటెండెంట్ కోదండపాణి, వాసు, ఇన్‌స్పెక్టర్ బాబు ఉన్నారు.

రైఫిల్ షూటింగ్ జిల్లా జట్ల ఎంపిక

తిరుపతి ఎడ్యుకేషన్ : ఉమ్మడి చిత్తూరు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం తిరుపతిలోని ఎస్వీజేఎస్ఎం పాఠశాల ఆవరణలో ఉమ్మడి చిత్తూరు జిల్లా అండర్–14, 17, 19 రైఫిల్ షూటింగ్ బాలబాలికల జిల్లా జట్ల ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి దాదాపు 250 మందికిపైగా క్రీడాకారులు హాజరయ్యారు. ఆయా విభాగాల్లో పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రదర్శన కనబరిచిన 27 మంది బాలురు, 27 మంది బాలికలను అండర్–14, 17, 19కు ఎంపిక చేసినట్లు ఎస్‌జీఎఫ్ కార్యదర్శులు విజయకుమారి, జయరామయ్య తెలిపారు.

ఆఫ్‌లైన్‌లో రేషన్ పంపిణీ

చిత్తూరు రూరల్: ప్రజా పంపిణీలో తలెత్తిన సర్వర్ సమస్య కారణంగా రాష్ట ప్రభుత్వం తాత్కాలికంగా ఆఫ్‌లైన్ పద్ధతిలో రేషన్ పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టినట్లు డీఎస్‌ఓ శంకరన్ తెలిపారు. కార్డుదారులకు ఇబ్బంది లేకుండా ఎండీయూ ఆపరేటర్లు సరుకులు అందజేస్తారన్నారు. సాంకేతిక సమస్య పరిష్కారం అయ్యేంత వరకు ఆఫ్‌లైన్‌లో సరుకుల పంపిణీ జరుగుతుందని పేర్కొన్నారు.